https://trinetnews.com/

# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

## తాజా తెలుగు వార్తలు

ప్రతి 3 గంటలకు

9849767747

9494184136

10 AM TO 1 PM

సంపుటి: 01 | సంచిక:31 | పేజీలు :02 | వెల:2/రూ | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | బుధవారం, సెప్టెంబర్ 16,2026

## కోటి ఎకరాలు కాదు..

### కేవలం 3.60 లక్షల ఎకరాలే నిషేధిత జాబితాలో ఉన్నాయి

: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16

22ఏ నిషేధిత భూముల జాబితాపై బీఆర్ఎస్ అసత్యాలు మాట్లాడుతోందన్న ఆది శ్రీనివాస్ బీఆర్ఎస్ పాలనలోని తప్పిదాలను సరిదిద్దుతుంటే ఓర్వలేకపోతున్నారని మండిపాటు మాక్ అసెంబ్లీ పేరుతో బీఆర్ఎస్ నాటకాలు ఆడుతోందని విమర్శ తెలంగాణలో సెక్షన్ 22ఏ నిషేధిత భూముల జాబితాపై బీఆర్ఎస్ పార్టీ పచ్చి అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శాసనసభ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్ ద్వారా కొందరు నేతలు భూ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. ఆనాటి పాలకులు చేసిన చారిత్రక తప్పిదాలను ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో సరిదిద్దుతుంటే ఓర్వలేక నిందలు వేస్తున్నారని మండిపడ్డారు.

## 'మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'..

# పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు



- అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై ప్రశ్నలు
- పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై నకిలీ ఎన్‌ఓసీ ఆరోపణ
- గంగుల కమలాకర్ భూములపైనా మంత్రి వ్యాఖ్యలు
- 22ఏలో నాలుగు లక్షల ఎకరాలే పట్టా భూములని వెల్లడి
- 47,440 ఎకరాలు తగ్గించినట్లు ప్రభుత్వం వెల్లడి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16

మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు తన మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని హరీశ్‌రావును ప్రశ్నించారు. "అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?" అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్‌ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్‌ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు. 22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు.

## అసెంబ్లీని సుదీర్ఘంగా నిర్వహించడం బీఆర్ఎస్ నేతలకు

# నచ్చదని విమర్శ




- రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ మధ్య పూర్తి సమన్వయం ఉందన్న శ్రీధర్ బాబు
- రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ గెలుస్తుందని వ్యాఖ్య

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య అత్యుత్తమ పరిపాలనా, రాజకీయ సమన్వయం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విజన్, పార్టీ నిర్మాణం ఒకే దిశలో పయనిస్తున్నాయని, రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తిరిగి ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు.ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో చర్చించాలనే తాము భావించామని... అయితే సభకు ముఖం చాటేసే వ్యూహంతోనే కావాలని గందరగోళం సృష్టించి వారు సభ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు శాసనసభ ప్రజాస్వామ్య నియమావళి, సభ నిర్వహణ అస్సలు నచ్చవని విమర్శించారు. తమ పదేళ్ల పాలనలో అసెంబ్లీని అతి తక్కువ రోజులు నడిపిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా సుదీర్ఘంగా సభను నిర్వహిస్తుంటే తట్టుకోలేక పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. సభాపతి స్థానాన్ని అవమానిస్తూ, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచేందుకు బీఆర్ఎస్ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలిచేస్తోందని శ్రీధర్ బాబు దుయ్యబట్టారు.

## ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కేటీఆర్ కాళ్లు మొక్కి మీ పార్టీలో చేర్చుకోమని ప్రాధేయపడ్డాడు దినేష్ చౌదరి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16



కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌పై బీఆర్ఎస్ నాయకుడు దినేష్ చౌదరి ఫైర్ అయ్యాడు. బీఆర్ఎస్ శ్రేణులపై దాడులు చేస్తామన్న వెంకట్ వ్యాఖ్యలపై దినేష్ చౌదరి ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడంలేదని.. బల్మూర్ వెంకట్ కేటీఆర్ కలిసి కాళ్లు మొక్కి నన్ను బీఆర్ఎస్‌లో పార్టీలో చేర్చుకోమని ప్రాధేయపడ్డావా లేదా? అని సూటిగా ప్రశ్నించారు. నీకు ధైర్యం ఉంటే కేటీఆర్‌ని ప్రాధేయపడలేదని మీ తల్లిదండ్రుల మీద ప్రమాణం వేసి చెప్పు అని సవాల్ విసిరారు. ఆరోజు కేటీఆర్‌ని అడుక్కుని ఈరోజు ఏమో బీఆర్ఎస్‌పై దాడి చేయిస్తానని మాట్లాడుతావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేయడం మాకు చేత కాదా? మేము ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతుంటే దానిని అలుసుగా తీసుకోవద్దని హెచ్చరించారు.

## లండన్ కు మీనాక్షి నటరాజన్.. తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జ్‌గా తమిళనాడు నేత చెల్లకుమార్?

ఉన్నత విద్య కోసం లండన్ వెళుతున్న మీనాక్షి నటరాజన్

తెలంగాణ బాధ్యతలను మరో సీనియర్ నేతకు అప్పగించే పనిలో అధిష్ఠానం

రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలిచిన చెల్లకుమార్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16

దేశవ్యాప్తంగా పార్టీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ అధిష్ఠానం కీలక కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా తెలంగాణతో సహా పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌చార్జ్‌లను, అలాగే ఐదారు రాష్ట్రాలకు నూతన పీసీసీ అధ్యక్షులను నియమించేందుకు సిద్ధమవుతోంది.

హైదరాబాద్‌ను పర్యాటకంగానే కాకుండా నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# హైదరాబాద్‌ను నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం



హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16


హైదరాబాద్‌ను పర్యాటకంగానే కాకుండా నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పటికే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తమ ఆఫ్ షోర్ క్యాంపస్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించాయని సీఎం తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీని నెట్ జీరో సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పుకొచ్చారు. ఈరోజు (బుధవారం) అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డితో సింగపూర్ వాణిజ్య - పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఇంధన వాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎంతో వారు చర్చించారు.

### మూసా, ఈసా నదుల సంగమం గాంధీ సరోవర్ వరకు మూసీ పునరుజ్జీవనం

తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ ప్రతినిధులు తెలిపారు. మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్స్ సిటీ అభివృద్ధి అంశాలను సింగపూర్ ప్రతినిధులకు సీఎం వివరించారు. తొలిదశలో మూసా, ఈసా నదుల సంగమం గాంధీ సరోవర్ వరకు మూసీ పునరుజ్జీవనం చేపట్టనున్నట్లు వివరించారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధితో పాటు, రాత్రి వేళా.. రాబడి పెంచేలా (నైట్ ఎకానమీ) ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక పరమైన సహకారం అందించాలని సింగపూర్ ప్రతినిధులను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

### పెట్టుబడులకు అన్నిరకాలుగా సహకరిస్తాం..

రాష్ట్రంలో పెట్టుబడులకు అన్నిరకాలుగా తమ ప్రభుత్వం సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పెట్టుబడులపై సానుకూలంగా సింగపూర్ ప్రతినిధులు స్పందించారు. ఈ సందర్భంగా సింగపూర్ ప్రతినిధులను ఫ్యూచర్ సిటీలో డిసెంబర్‌లో నిర్వహించే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, దక్షిణాసియా సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చోంగ్, కాన్సుల్ - జనరల్ విలియం చిక్, ఇతర సింగపూర్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## 70 పేట్రియాట్ ఇంటర్‌సెప్టార్లతో..

## 20 ఇరానీ క్షిపణుల

# కూల్చివేత

దుబాయ్:ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16


ఇరాన్‌తో జరుగుతున్న వార్‌లో అమెరికా తన ఆయుధ సంపదను భారీగా పోగొట్టుకుంటున్నది. మిస్సైల్ ఇంటర్‌సెప్టార్లను విరివిగా వాడేస్తున్నది. పశ్చిమాసియాలో ఇరాన్ దాడులను తిప్పికొట్టేందుకు అమెరికా తన క్షిపణి రక్షణ వ్యవస్థను వినియోగిస్తున్నది. అయితే విభిన్న వ్యూహాలతో ఇరాన్ దాడులు చేస్తున్న నేపథ్యంలో.. అమెరికా తన ఆయుధాలను అధికంగా వాడాల్సి వస్తున్నది. గత వారం జోర్డాన్‌లోని అమెరికా వైమానిక దళంపై ఇరాన్ దాడి చేసిన విషయం తెలిసిందే. బాలిస్టిక్ క్షిపణులతో ఇరాన్ విరుచుకుపడింది. ఆ దాడిని తిప్పికొట్టేందుకు అమెరికా సుమారు 70 హై ఎండ్ ఎయిర్ డిఫెన్స్ ఇంటర్‌సెప్టార్లను వాడినట్లు తెలుస్తోంది.

# కోటి ఎకరాలు కాదు..

## కేవలం 3.60 లక్షల ఎకరాలే నిషేధిత జాబితాలో ఉన్నాయి: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

త్రినెట్ న్యూస్, సెప్టెంబరు16

22ఏ నిషేధిత భూముల జాబితాపై బీఆర్ఎస్ అసత్యాలు మాట్లాడుతోందన్న ఆది శ్రీనివాస్ బీఆర్ఎస్ పాలనలోని తప్పిదాలను సరిదిద్దుతుంటే ఓర్వలేకపోతున్నారని మండిపాటు మాక్ అసెంబ్లీ పేరుతో బీఆర్ఎస్ నాటకాలు ఆడుతోందని విమర్శ తెలంగాణలో సెక్షన్ 22ఏ నిషేధిత భూముల జాబితాపై బీఆర్ఎస్ పార్టీ పచ్చి అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శాసనసభ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్ ద్వారా కొందరు నేతలు భూ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. ఆనాటి పాలకులు చేసిన చారిత్రక తప్పిదాలను ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో సరిదిద్దుతుంటే ఓర్వలేక నిందలు వేస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో ఏకంగా కోటి ఎకరాల భూములను 22ఏ జాబితాలో చేర్చారంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన ఖండించారు. వాస్తవానికి హైకోర్టు ఆదేశాలు, తీవ్రమైన న్యాయపరమైన వివాదాలు ఉన్న కేవలం 3.60 లక్షల ఎకరాల భూములను మాత్రమే నిబంధనల ప్రకారం నిషేధిత జాబితాలో ఉంచినట్లు స్పష్టం చేశారు. అధికారుల తప్పిదం వల్ల ఎక్కడైనా చిన్నపాటి లోపాలు తలెత్తితే వాటిని ప్రభుత్వం వెంటనే సరిదిద్దుతోందని తెలిపారు.అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే సభకు హాజరుకాకుండా 'మాక్ అసెంబ్లీ'ల పేరుతో నాటకాలు ఆడటం బీఆర్ఎస్ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. సభాపతిని, దళిత వర్గాలను, విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అవమానిస్తూ ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. గత పదేళ్లలో ధరణి అడ్డం పెట్టుకుని జరిగిన భూ దారుణాలను త్వరలోనే ఆధారాలతో సహా అసెంబ్లీ వేదికగా బట్టబయలు చేస్తామని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.



మొదటిపేజీ తరువాయి

కోటి ఎకరాలు కాదు..

రాష్ట్రంలో ఏకంగా కోటి ఎకరాల భూములను 22ఏ జాబితాలో చేర్చారంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన ఖండించారు. వాస్తవానికి హైకోర్టు ఆదేశాలు, తీవ్రమైన న్యాయపరమైన వివాదాలు ఉన్న కేవలం 3.60 లక్షల ఎకరాల భూములను మాత్రమే నిబంధనల ప్రకారం నిషేధిత జాబితాలో ఉంచినట్లు స్పష్టం చేశారు. అధికారుల తప్పిదం వల్ల ఎక్కడైనా చిన్నపాటి లోపాలు తలెత్తితే వాటిని ప్రభుత్వం వెంటనే సరిదిద్దుతోందని తెలిపారు.అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే సభకు హాజరుకాకుండా 'మాక్ అసెంబ్లీ'ల పేరుతో నాటకాలు ఆడటం బీఆర్ఎస్ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. సభాపతిని, దళిత వర్గాలను, విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అవమానిస్తూ ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. గత పదేళ్లలో ధరణి అడ్డం పెట్టుకుని జరిగిన భూ దారుణాలను త్వరలోనే ఆధారాలతో సహా అసెంబ్లీ వేదికగా బట్టబయలు చేస్తామని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

మొదటిపేజీ తరువాయి

## 70 పేట్రియాట్ ఇంటర్‌సెప్టార్లతో..

# 20 ఇరానీ క్షిపణుల కూల్చివేత

కేవలం 20 ఇరానీ బాలిస్టిక్ క్షిపణులను కూల్చేందుకు సుమారు 60 నుంచి 70 వరకు పేట్రియాట్ ఇంటర్ సెప్టార్లను వాడినట్లు అంచనా వేస్తున్నారు. వీటితో పాటు డజన్ సంఖ్యలో థాడ్ ఇంటర్‌సెప్టార్లను కూడా వాడినట్లు తెలుస్తోంది. ఇరానీ దళాలు జోర్డాన్‌లో ఉన్న మువాఫక్ సాల్తీ ఎయిర్ బేస్‌పై అటాక్ చేసిన విసయం తెలిసిందే. ఆ సమయంలో సుమారు 20 క్షిపణులను ఇరాన్ వదిలింది. దాంట్లో 18 క్షిపణులను అమెరికా దళాలు కూల్చివేశాయి. అమెరికా, జోర్డాన్ సంయుక్తంగా దాడిని తిప్పిక?టినా, కొన్ని ఇరానీ క్షిపణులు బేస్‌ను ఢీకొట్టి అక్కడ ఉన్న విమానాలను ధ్వంసం చేశాయి. కానీ ఆ దాడులు అమెరికాకు పెనుభారం అవుతున్నాయి.

మొదటిపేజీ తరువాయి

# పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

# లండన్ కు మీనాక్షి నటరాజన్..

ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మీనాక్షి నటరాజన్ ఉన్నత విద్య కోసం లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు వెళ్తుండటంతో ఆమె స్థానంలో తమిళనాడు సీనియర్ నేత, మాజీ ఎంపీ డాక్టర్ ఎ. చెల్లకుమార్‌ను నియమించే అవకాశం ఉందనే వార్తలు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి.మీనాక్షి నటరాజన్ లండన్ లో ఉండే ఈ పది నెలల కాలం ఆమె ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాల్సి రావడంతో, క్రియాశీలకంగా ఉన్న తెలంగాణ బాధ్యతలను మరొక సీనియర్ నేతకు అప్పగించాలని అధిష్ఠానం నిర్ణయించింది.

### ఎవరీ డాక్టర్ ఎ. చెల్లకుమార్?

తమిళనాడుకు చెందిన ఈ సీనియర్ నాయకుడు 1991 (అన్నా నగర్), 1996 (టి.నగర్) అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కృష్ణగిరి నుంచి ఎంపీగా విజయం సాధించారు. గతంలో ఏఐసీసీ కార్యదర్శిగా, గోవా రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన అనుభవం చెల్లకుమార్‌కు ఉంది. గ్రౌండ్ లెవెల్ కేడర్‌తో మమేకమయ్యే సౌమ్యుడైన నాయకుడిగా ఆయనకు మంచి పేరుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న వేళ పార్టీ-ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయం సాధించేందుకు అనుభవజ్ఞుడైన నాయకుడిని ఇన్‌చార్జ్‌గా తీసుకురావాలని అధిష్ఠానం భావిస్తోంది.

# నాగోల్ హత్య కేసులో నిందితుడు మంత్రి తుమ్మల అనుచరుడే..!

త్రినెట్ న్యూస్, సెప్టెంబరు16

హైదరాబాద్ నాగోల్ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జేకే మహేష్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరుడే అని తేలింది. ఏ మాత్రం భయం లేకుండా 'ప్రభుత్వ వాహనం' అని బోర్డు ఉన్న కారులో వచ్చి హత్యకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది.నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడ ఆనంద్‌నగర్ చౌరస్తా సమీపంలో సోమవారం రాత్రి రౌడీషీటర్ మహమ్మద్ నయీమ్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ కేసులో ఇల్లెందుకు చెందిన రౌడీషీటర్ ఉమామహేశ్వర్ అలియాస్ జేకే మహేష్‌ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. మహేష్‌తో పాటు మరో ఐదుగురు ఈ హత్యలో పాల్గొన్నట్లు సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా పోలీసులు గుర్తించారు.అయితే జేకే మహేష్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావువ అనుచరుడే అని తెలిసింది. మంత్రి తుమ్మల కొడుకు యుగంధర్‌కు అనుచరుడిగా ఉంటూ.. రౌడీషీటర్‌గా చలామణీ అవుతున్నాడు. ఇక దీపదాస్ మున్షీ మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో అతను కాంగ్రెస్ పార్టీలో చేరాడు. కాంగ్రెస్ నాయకుడు మువ్వా విజయ్ బాబుతో కూడా అతనికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, కాంగ్రెస్ నాయకులతో కలిసి రౌడీ రాజకీయాలు చేస్తాడని సమాచారం. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.






# వివాహా బంధానికి 20 ఏండ్లు..

## పిల్లల సమక్షంలో మరోసారి ఒక్కటైన సూర్య - జ్యోతిక!

త్రినెట్ న్యూస్, సెప్టెంబరు16


కోలీవుడ్‌లో అత్యంత ఆదర్శవంతమైన స్టార్ దంపతులుగా పేరు తెచ్చుకున్న సూర్య, జ్యోతిక మరోసారి వివాహ బంధంతో ఒక్కటయ్యారు. తమ వివాహం జరిగి 20 ఏళ్లు పూర్తి కావడంతో, తమ పిల్లలు మరియు అత్యంత సన్నిహితుల సమక్షంలో వారు ఘనంగా పెళ్లి వేడుకలు చేసుకున్నారు.నిజానికి సూర్య, జ్యోతికలు 2006 సెప్టెంబర్ 11న వివాహం చేసుకున్నారు. అప్పట్లో పెద్దల అంగీకారంతో ఘనంగా ఒక్కటైన ఈ జంట, ఇండస్ట్రీలోనూ రియల్ లైఫ్‌లోనూ బెస్ట్ కపుల్‌గా నిలిచింది. ఇప్పుడు సరిగ్గా ఇరవై ఏళ్లు పూర్తయిన సందర్భంగా వారు మరోసారి ఈ వేడుకను జరుపుకున్నారు. ఈ సుందరమైన క్షణాలను 'ది సీక్వెల్ -- 20 ఏళ్ల ప్రేమ, పోరాటం' అంటూ అభివర్ణిస్తూ, ఇందుకు సంబంధించిన ప్రత్యేక వీడియోను వారు సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు.ఈ సందర్భంగా జ్యోతిక మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక పెళ్లి వేడుక మాత్రమే కాదని, తమ మధ్య ఉన్న అపరిపూర్ణతలను, సర్దుబాట్లను, అవగాహనను, త్యాగాలను, నిస్వార్థమైన ప్రేమను సెలబ్రేట్ చేసుకునే అద్భుతమైన క్షణమని భావోద్వేగంతో పంచుకున్నారు. తమ పిల్లల సమక్షంలో జరిగిన ఈ వేడుక తమ ప్రయాణానికి మరింత ప్రత్యేకతను తెచ్చిందని ఆమె తెలిపారు. ప్రస్తుతం సూర్య, జ్యోతికల ఈ అరుదైన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండగా, టాలీవుడ్, కోలీవుడ్ సెలబ్రిటీలతో పాటు అభిమానులు ఈ క్యూట్ దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.





# హైదరాబాద్‌లో భూగర్భ జలాల డేంజర్ బెల్స్..

# భాగ్యనగరంలో నీటి కష్టాలు తప్పవా?



గ్రేటర్ హైదరాబాద్‌లో ఆందోళనకరంగా పడిపోతున్న భూగర్భ జలాలు

గతేడాదితో పోలిస్తే సగటున 5 మీటర్ల మేర తగ్గిన నీటిమట్టం

22 శాతం వర్షపాతం లోటు, పెరిగిన వినియోగమే ప్రధాన కారణం

కుత్బుల్లాపూర్‌లో ఏకంగా 39 మీటర్లకు పడిపోయిన నీటిమట్టాలు

ఈ నెల వర్షాలు లేకుంటే తీవ్ర నీటి కష్టాలు తప్పవని హెచ్చరిక


త్రినెట్ న్యూస్, సెప్టెంబరు16

వర్షాకాలం ముగింపు దశకు చేరుకున్నా గ్రేటర్ హైదరాబాద్ వాసులను భూగర్భ జలాల సమస్య తీవ్రంగా వేధిస్తోంది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం, మరోవైపు నీటి వినియోగం భారీగా పెరగడంతో భూగర్భ జలాలు అట్టడుగు స్థాయికి పడిపోయాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టు నాటికి సగటు భూగర్భ జలమట్టం ఏకంగా 4.84 మీటర్లు పడిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.భూగర్భ జలవనరుల శాఖ విశ్లేషణ ప్రకారం.. ఆగస్టు చివరి నాటికి గ్రేటర్ పరిధిలో సాధారణంగా 460 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 360 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. ఇది సాధారణం కంటే 22 శాతం తక్కువ. వర్షపాతం లోటు కారణంగా నగరవాసులు తాగునీరు, ఇతర అవసరాల కోసం బోర్లపై ఎక్కువగా ఆధారపడ్డారు. ఈ రెట్టింపు ప్రభావంతో భూగర్భ జలాలు శరవేగంగా అడుగంటిపోయాయి. గతేడాది ఆగస్టులో సగటున 6.36 మీటర్ల లోతులో లభ్యమైన భూగర్భ జలాలు, ప్రస్తుతం 11.20 మీటర్ల లోతుకు పడిపోయాయి. నగరంలోని చాలా ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ముఖ్యంగా కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, అమీర్‌పేట్, బాచుపల్లి, శేరిలింగంపల్లి, దుండిగల్, రాజేంద్రనగర్, సరూర్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ వంటి కీలక మండలాల్లో భూగర్భ జలాలు 15 నుంచి 20 మీటర్ల కంటే ఎక్కువ లోతుకు చేరాయి. అత్యంత దారుణంగా కుత్బుల్లాపూర్ మండలంలో నీటిమట్టాలు 39 మీటర్లకు పైగా లోతుకు పడిపోవడం గమనార్హం. గ్రేటర్ పరిధిలోని మొత్తం 73 శాతం ప్రాంతంలో భూగర్భ జలాలు 10 మీటర్ల కంటే దిగువన ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నెలలో భారీ వర్షాలు కురిసి, భూగర్భ జలాలు తిరిగి పుంజుకుంటేనే కొంత ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. లేనిపక్షంలో రానున్న వేసవిలో భాగ్యనగరవాసులు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరిస్తున్నారు. సెప్టెంబర్ వర్షపాతమే హైదరాబాద్ భవిష్యత్ నీటి భద్రతను నిర్ధారిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## తిరుమలలో కొత్త శకం.. మ్యూజియం నుంచి యాప్ వరకు

# సీఎం చంద్రబాబు ప్రారంభోత్సవాలు





తిరుమలలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు

శ్రీ వేంకటేశ్వర మ్యూజియంను ప్రారంభించనున్న సీఎం

భక్తుల భద్రత కోసం ఎల్ఐసీతో కలిసి గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం

పర్యావరణ పరిరక్షణకు 32 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

యాత్రికుల వసతి కోసం అందుబాటులోకి 'నందకం' యాప్

త్రినెట్ న్యూస్, సెప్టెంబరు16

సీఎం చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆయన తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో చేపట్టిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను నేడు ప్రారంభించనున్నారు. భక్తుల భద్రత, సౌకర్యాలే లక్ష్యంగా ఈ ప్రాజెక్టులను అందుబాటులోకి తెనున్నారు.ఇందులో భాగంగా శ్రీవారి విశేషాలు, తిరుమల విశిష్టతను భక్తులకు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన శ్రీ వేంకటేశ్వర మ్యూజియంను సీఎం ప్రారంభించనున్నారు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో, 4 అంతస్తులతో నిర్మించిన ఈ మ్యూజియంలో 14 గ్యాలరీలు, 8,000కు పైగా ప్రదర్శనలు ఉన్నాయి. దీంతో పాటు తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎల్ఐసీతో కలిసి టీటీడీ తీసుకొచ్చిన గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని కూడా ఆయన ప్రారంభించనున్నారు.దర్శనం కోసం గంటల తరబడి వేచి ఉండే భక్తుల కోసం 'తిరుమల హీలింగ్ అండ్ డివోషన్ ఎక్స్‌పీరియన్స్' కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1లో ఇమ్మెర్సివ్ థియేటర్‌తో పాటు లైవ్ మెడిటేషన్ కార్యక్రమాలను ఇందులో ప్రసారం చేయనున్నారు. యాత్రికుల వసతి గదుల కోసం రూపొందించిన 'నందకం యాప్'ను కూడా ముఖ్యమంత్రి లాంచ్ చేయనున్నారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ తిరుమల ఘాట్ రోడ్లలో నడిపేందుకు 32 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి రానున్నాయి. రిలయన్స్ సంస్థ 25 బస్సులు, భారత్ బయోటెక్ 7 బస్సులను టీటీడీకి విరాళంగా అందించాయి. ఈ బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించనున్నారు.

edited, Printed, Published and Owned by: Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136